<u>షష్ఠి పూర్తి</u>

(సంకలనం :డి.నారాయణ రావు,విద్యానగర్,హైదరాబాద్,తెలంగాణా రాష్ట్రం)

మనం సామాన్యంగా చూస్తుంటాం. మగవారికి 60 ఏళ్ళు రాగానే లేదా 60 ఏళ్ళు పూర్తికాగానే భార్యాభర్తలిరువురికీ మళ్ళీ పెళ్లి జరిపినట్లుగా ఓ వేడుకైన తంతు జరుపుతారు.నిజానికి మన శాస్త్రం అలా చెప్పలేదు. భాస్కర భట్టు అభిప్రాయం ప్రకారం అరిష్ట పరిహారం కొరకు 50 సంవత్సరాల నుండి ప్రతి 5 సంవత్సరాలకొకసారి క్రింద వివరించిన శాంతులు జరుపాలి.

ఆయా వయసులో శాంతి జరపడం ముఖ్యం. ఒకవేళ ఆయా కాలంలో శాంతి జరపడం వీలు కాని పక్షంలో 1 లేదా 2 సంవత్సరాలకైనా జరుపవచ్చును. దీన్ని గౌణ కాలం అంటారు. మండన మిశ్రుని అభిప్రాయం ప్రకారం గౌణకాలం కూడా ముఖ్యకాలానికి సాదృశమే కనుక గౌణకాలంలోనైనా జరపాలి.

వయోవస్థాభిధ శాంతయః

భట్టభాస్కరీయ మతానుసారిణ్యః వయోవస్థా శాంతయః పంచాశత్ వర్షమారభ్య పంచభిః పంచభిః వర్షైర్యుక్తాః/అన్యమతేన - షష్టితమ వర్షమారభ్య దశభిర్దశభిర్వర్షైః శాంతిరుక్తాః/

శ్లో// వైష్ణవీ వారుణీ చైవ తతశ్చోగ్రరథీ తథా /

మహారథీ భీమరథీ ఐంద్రీచైవ విశేషతః //1//

చాంద్రీదార్శనికీ రౌద్రీ సౌరీ మృత్యుంజయీ తథా /

మహామృత్యుంజయీ శాంతిః క్రమశశ్చ ప్రకీర్తితాః /

అరిష్ట పరిహారార్థం శాంతిం కుర్యాత్ప్రయత్నతః //2//

1. వైష్ణవీ శాంతి ----50 వ సంవత్సరము
2. వారుణీ శాంతి ----55 వ సంవత్సరము
3. ఉగ్రరథ శాంతి ---60 వ సంవత్సరము
4. మృత్యుంజయ శాంతి ---65 వ సంవత్సరము
5. భౌమరథీ శాంతి ---70 వ సంవత్సరము
6. ఐంద్రీ శాంతి ---75 వ సంవత్సరము
7.సహస్ర చంద్ర దర్శన శాంతి ---80 వ సంవత్సరము
8. రౌద్రీ శాంతి ---85 వ సంవత్సరము
9.కాలస్వరూప శౌరి శాంతి ---90 వ సంవత్సరము
10. త్ర్యంబక మహారథి శాంతి ---95 వ సంవత్సరము
11. శతాబ్ది -- మహామృత్యుంజయ శాంతి --- 100 వ సంవత్సరము

శ్లో// ముఖ్యకాలే యథావశ్యం కర్మకర్తుం నశక్యతే /

గౌణకాలేపి కర్తవ్యం గౌణోప్యత్రేదృశో భవేత్ //

(మండన కారికాయాం / ఆచారరత్నం)

యదాచ -కేన చిదంతరాయేణ ముఖ్యకాలే అనుష్ఠానం నశక్యతే తదా గౌణకాలే ఏక షష్ఠితమే ద్విషష్ఠితమేవర్షేవా ఉగ్రరథ శాంతిః కర్తవ్యాః/ ఏవం సర్వత్ర / ఈదృశః స్వకాలాదుత్తరః కాలో గౌణోపి ముఖ్యసమః / యత్ర గౌణ కాలేప్యనుష్ఠానే ప్రాయశ్చిత్తం నాస్తి సగౌణః ముఖ్యసదృశః / ఇతి ఆచార రత్నాదౌ స్పష్టం //

షష్ట్యబ్దపూర్తి శాంతిః

అథోగ్రరథశాన్తించ శౌనకోహం ద్విజన్మనాం / ప్రవక్ష్యామి సమాసేన సర్వారిష్ట నివృత్తయే // జన్మతష్షష్టిమే వర్షే మృత్యురుగ్ర రథోన్నృణామ్//

జన్మాబ్దే జన్మమాసేచ స్వజన్మ దివసే తథా / జన్మర్ క్షే చైవకర్తవ్యా శాంతిరుగ్రరథాహ్వయా// (పుట 66)

బోధాయనోక్తోz గ్రరథ శాన్తిః (పుట 68)

జన్మదినాదారభ్య షష్టితమ వత్సరే జన్మమాసే,జన్మనక్షత్రే - శాన్తిరత్నాకరః (గోమఠం)

యజమానస్య చంద్రతారాబలాన్వితే శుభనక్షత్రే కాలే

బోధాయన షష్టిపూర్తి శాంతిః (పుట 1)

షష్టిపూర్తిప్రయోగః

జననవర్ష తన్మాస తద్దివస్య పూర్వేద్యుః శరీరశుద్ధ్యర్థం కేశ శ్మశ్రు లోమ నఖాని వాపయిత్వా//

జన్మాది షష్టితమ వర్ష ప్రవేశే జన్మనక్షత్రేz నుకూల నక్షత్రేవా శుభదివసే (పుట 15)

(షష్టిపూర్తి వ్రతకల్పము-చల్లా)